GCG1-3-TE

# శిష్యులనుగా చేయుడి: యేసు ప్రతీ క్రైస్తవునికిచ్చిన పిలుపు- కార్యక్రమం 3.

**అనౌన్సర్:  దీనిలోని ముఖ్యమైన అంశం ఏమిటి?**

**యేసు క్రీస్తు అమెరికా, కెనడా, మధ్య అమెరికా, దక్షిణ అమెరికా, యూరపు, మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా, ఆసియా, ఫిలిప్పీయన్సు, ఆస్ట్రేలియాలోని క్రైస్తవులు ముఖ్యంగా ఏంచెయ్యాలని కోరుతున్నాడు?**

**నాకు శిష్యులనుగా చేయుడని యేసు చెప్పెను. శిష్యులనగా ఎవరు? శిష్యులను ఎలా చెయ్యాలి?**

**దీనికి జవాబు చెప్పే అతిధి రబ్బీ గల్లాటి, మూడు వేల రెండొందల సభ్యులున్న చర్చ్‌కి పాస్టరు - నాలుగు ఉదయారాధనల సంఘం. ఈయన ఏడాదికి ఎనిమిది మందిని శిష్యులనుగా చేస్తున్నాడు. వారు వెళ్లి పలువురిని శిష్యులనుగా చేస్తున్నారు.**

**మీరు ఎన్నడూ ఎవర్నీ శిష్యులనుగా చేయకపోతే ఇప్పుడు చేయడం సాధ్యమేనా? తెలుసుకోవలసిన ఆచరణాత్మక అంశాలేమిటి?**

**ఈ అంశాలను నేటి జాస్ ఆంకేర్ బర్గ్ షో కార్యక్రమాన్ని తెలుసుకుంటారు.**

*****

డా. జాస్ ఆంకర్ బర్గ్:    :  మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం. చూడండీ, ఈ కార్యక్రమం ప్రస్తుతం రెండువందల దేశాలలో ప్రదర్శింపబడుతుంది. కనుక ప్రపంచ వ్యాప్తంగా అనేకులు T.V. లలో మా ప్రోగ్రాంను చూస్తున్నారు. మన మందరం, ఏడు బిలియనుల ప్రజలున్న భూగ్రహంపై జీవిస్తున్నామనే సంగతి గుర్తించుకోవాలి. ఈ ప్రజలందరిలో నాలుగున్నర బిలియనుల ప్రజలకు యేసు క్రీస్తు ప్రభువంటే ఎవరో తెలియదు. వారిని అందుకొనేందుకు ప్రభువొక ప్రణాళిక నిచ్చాడు. దాన్ని గురించే నేడు మాట్లాడుతున్నాం. దాని పేరు యేసు ఇచ్చిన మహా ఆజ్ఞ. మావద్దకువచ్చి ఈ అంశాన్ని వివరించడానికి, క్రీస్తు మహా ఆజ్ఞలో మనకొరకున్న వాగ్దానాలను తెలియజేయడానికి ప్రఖ్యాత బైబిలు బోధకుల్లో ఒకరైన రబ్బీని ఆహ్వానించాను. రబ్బీ, క్రీస్తు మహా ఆజ్ఞలో దాగి ఉన్న ఐదు ప్రశ్నలకు యేసు క్రీస్తు జవాబు చెప్పాడనే సంగతిని మీరు తెలిపారు. అదేమిటో చెప్పండి.

డా. రోబ్బి గల్లాటే:  అ ఐదు ప్రశ్నలు చెబుతున్నాను, "ఎవరి వద్దకు వెళ్ళాలి?" ఎక్కడికి వెళ్ళాలి? దేనితోటి వెళ్ళాలి? ఏవిధంగా వెళ్ళాలి? తర్వాత చివరిగా, ఎందుకు వెళ్ళాలి?

మొదటి ప్రశ్న, ఎవరి వద్దకు వెళ్ళాలి? ఆవచనం ప్రారంభంలోనే యేసు, వెళ్లి సమస్త జనులను శిష్యులను చెయ్యమన్నాడు. సర్వలోకము అనే పదం 'ethnai' అనే గ్రీకు పదం. ఒకేరకం ఆచారాలను సూచించే పదం దీనిలోంచే వచ్చింది. ఈ పదాన్ని గురించి గ్రీకు- ఇంగ్లీషు నిఘంటువు ఇలా చెబుతుంది. 'స్నేహభావం, సంస్కృతి, ఒకేరకం ఆచారాల ద్వారా కలుపబడిన మనుష్యులు' అని వివరించింది. దీన్లో ఒక సమస్య ఉంది, జాస్. సర్వలోకమనేది ఒక ప్రత్యేకమైన స్థలమని మనం తలంచుకుంటున్నాం. యేసు, యేసు దాన్ని ప్రజలని భావించాడు. ఇక్కడ ఒక ఉదాహరణ చెబుతున్నాను. ఇండోనేషియా అనగా అది కేవలం ఒక దేశం మాత్రమే. ఐతే ఇండోనేషియా లోపల ఉన్న మూడొందల రకాల ప్రజల గుంపులతో అది ఒకే దేశంగా ఉన్నది.

డా. జాస్ ఆంకర్ బర్గ్:   :  నిజమే, ఈ ప్రజల గుంపు లందరికీ బోధించమని ప్రభువు చెప్పాడు.

డా. రోబ్బి గల్లాటే:  ఔను. నిజమే ప్రజలు ఎందుకు క్రీస్తు మహా ఆజ్ఞను పాటించడంలేదు? ప్రజలు సర్వలోకమునకు ఎందుకు వెళ్ళడం లేదు? క్రీస్తు యిచ్చిన మహా ఆజ్ఞకు మరొక ఆజ్ఞకు సంబంధ మున్నదని నేను నమ్ముతున్నాను. యేసు క్రీస్తు బైబిలులో చెప్పిన సంగతి గుర్తున్నది కదా? "నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణ హృదయముతోను,  నీ పూర్ణ మనస్సుతోను,  నీ పూర్ణ శక్తితోను, నీ పూర్ణ వివేకముతోను, ప్రేమింపవలెను. నిన్నువలె నీ పొరుగు వాని ప్రేమింపవలెను" అని వ్రాయబడింది. ఈ రెండిటికి సంబంధముంది. నీకు దేవునిపైన ప్రేమ ఉన్నప్పుడు నీవు నీ పోరుగువనిని ప్రేమిస్తావని యేసు చెబుతున్నాడు.

దీనిని ఆలోచించి చూడండి. మనకు పొరుగు వారితో సరైన సంబంధం లేకపోతే, దేవుని తోటి మన సంబంధం తప్పకుండా పాడిపోతుంది. కనుక, దేవునిపై మన ప్రేమ పెరిగితే, సహజంగా ఇతరులపైన ప్రేమ పెరుగుతుంది.

డా. జాస్ ఆంకర్ బర్గ్:   :  అవును అది వాస్తవం.

డా. రోబ్బి గల్లాటే:  మొదటి యోహాను నాలుగులో ఇలా వ్రాయబడింది. ఏడవ వచనం ఏమంటున్నదో చూడండి. "ప్రియులారా, మనము ఒకనినొకడు ప్రేమింతము, ఏలయనగా ప్రేమ దేవునిమూలముగా కలుగుచున్నది. ప్రేమించు ప్రతి వాడును దేవుని మూలముగా పుట్టినవాడై దేవుని ఎరుగును". తర్వాతి వచనం. "దేవుడు ప్రేమా స్వరూపి, ప్రేమలేనివాడు దేవుని ఎరుగడు". పదకొండవ వచనం. "దేవుడు మనలను ఈలాగు ప్రేమింపాగా మనమొకనినొకడు ప్రేమింప బద్ధులమై యున్నాము. ఏ మానవుడును దేవుని

ఎప్పుడును చూచియుండలేదు; మనమొకనినొకడు ప్రేమించినయెడల దేవుడు మనయందు నిలిచియుండును; ఆయన ప్రేమ మనయందు సంపూర్ణమగును"

రెండు ఎపిసోడుల ముందు దీనిని చూశాం. తండ్రి యొక్క ప్రేమ కుమారుని మూలంగా శిష్యుల ఆత్మలలోకి నేరుగా వెళుతుంది. మనము ఇతరుల్ని ప్రేమిస్తుండగా తండ్రికి మనపై ఉన్న ప్రేమను బట్టి, సర్వలోకానికి వెళ్లి సువార్తను ప్రకటించగలుగుతాం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఇలంటి సేవయే ఆది సంఘంలో జరిగింది. వారు దానిని జరిగించారు.

**డా. రోబ్బి గల్లాటే:** అవును, చూడండి. సువార్తీకరణను మనం ఒక్క రాత్రి సంఘటనగా మార్చివేస్తున్నాం. ఒక్క రాత్రి కూడికలను బట్టి ప్రభువును స్తుతిస్తున్నాము. ఈ లోకంలో సువార్త చేయడంలో ఒక భాగంగా, కర పత్రికలను వీధులలో పంచుతున్నాము. దాన్ని బట్టి దేవునికి స్తోత్రం. కర పత్రికలను నేను పలుమార్లు ఉపయోగించాను. ఐతే ప్రజల్ని మనం దీన్ని మించి ప్రేమించాలి. ఒక రాత్రి కూడికల్ని మించి ప్రేమించాలి. పజలను నిరంతరం, అన్ని స్థలములలోనూ ప్రేమించగలగాలి. మన చుట్టూ ఉన్న పరిస్థితులను, ప్రజల మనస్తత్వాలను పూర్తిగా అర్ధంచేసుకొని వారిని ప్రేమించడం నేర్చుకోవాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : రబ్బీ, ఇది ఆశ్చర్యాత్మకమా? ఇది ప్రజల జీవితంలో సాధ్యమౌతుందా?

**డా. రోబ్బి గల్లాటే:** అవును. ఒకే స్థలానికి పలుమార్లు, పదే పదే వెళుతూ ప్రజలను కలుస్తుండాలి. మీరొక కాఫీ హోటలుకు వెళ్తారానుకోండి. నాకు కాఫీ ఇష్టం గనుక, తరచుగా కాఫీకి వెళ్లి అక్కడికి వచ్చే ప్రజలతో స్నేహం చేస్తుంటాను. పరిచయాలు ఏర్పడుతుంటాయి. కాఫీకి వచ్చే ప్రజలను గురించిన సంగతులు మనకు తెలుస్తాయి. నేను చర్చిలో సభ్యులను అడుగుతున్నాను. ఎంతమంది ప్రజలతో మీరు స్నేహాన్ని

పెంచుకుంటున్నారు? దీన్నే మరో విదంగా అడుగుతే, మీకు ఎంతమంది అవిశ్వాసులు తెలుసు? చూడండీ, మన ఈ క్రైస్తవ జీవితంలో ఈ లోకంలో ఎంతో ప్రత్యేకంగా జీవిస్తుంటాం- క్రైస్తవ పాఠశాలలో చదువుతాం. క్రైస్తవ కాలేజీలలో చదువుతాం, క్రైస్తవ వివాహాలను చేసుకుంటాం. నీటమునిగి బాప్తీస్మం తీసుకుంటాం.చర్చిలో ఆరాధనలకు వెళ్తుంటాం.  ఆదివారం బడులకు వెళ్తుంటాం. మనమీ లోకంలో ఎంతో ప్రత్యేకంగా జీవిస్తున్నందువలన అవిశ్వాసులైన స్నేహితులు ఎక్కువ మంది లేరు. మన తప్పిపోయిన వారి యొద్దకు వెళ్లాలని యేసు చెప్పాడు.

ఐతే ఈ పనినెలా చెయ్యాలి? యేసు చూపుతున్నాడు. ప్రజలు ఉన్నచోటికి మనం వెళ్ళాలి. అపోస్తులులకార్యములు 1:8, లో యేసు పరలోకానికి ఎక్కి వెళ్తూ, శిష్యులకు ఇచ్చిన ఆజ్ఞ ఇక్కడ జ్ఞాపకంచేసుకోవాలి. "పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోనూ. యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను". శిష్యులు యెరూషలేములో పని ప్రారంభించాలని చెప్పాడు. సర్వలోకానికి వెళ్లి సువార్తను ప్రకటించాలని చెబుతుంటాము గాని, మొదట పొరుగు వారికి బోధించాలనేది మరచిపోతుంటాం. చూడండీ, సర్వలోకానికి వెళ్లేందుకు ముందు, మీరున్న వీధిని దాటి వెళ్ళండి, లేదా వీధిలో నడుస్తూవెళ్లి కలిసిన వ్యక్తిని యేసు క్రీస్తు సువార్తను చెప్పండి.

యేసు చెబుతున్నది - మీ పరిసర ప్రాంతం యెరూషలేముకు వెళ్ళిన తర్వాత, యూదయకు వెళ్ళండి - ఇది మనమున్న రాష్ట్రం కావచ్చు. మీరు ఉన్న రాష్ట్రం కావచ్చు. తర్వాత సమరయ, కఠినమైన స్థలం - మీరు నివసిస్తున్న దేశం కూడా ఇదే కావచ్చు. తర్వాత భూదిగంతాలకు వెళ్ళమన్నాడు. ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమంటే, (పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు), యెరూషలేములోను, యోదయ సమరయ

దేశములయందంతటను భూదిగంతముల వరకు నాకు సాక్షులై యుందురని యేసు చెబుతున్నాడు. విశ్వాసులంగా మనం లోకంలోని ఈ నాలుగు భాగములకు సువార్తను అందించి క్రీస్తు మహా ఆజ్ఞకు లోబడాలి.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఈ పని ఎలా చెయ్యాలి?

డా. రోబ్బి గల్లాటే: యేసు ఈ పనిని ఎలా చెయ్యాలనే కొన్ని పద్ధతులను తెలిపాడు. నా జీవితంలోని ఒక కథను చెబుతున్నాను. సువార్త సేవా పరిచర్యలో దేవుడు నన్ను బలంగా వాడు కుంటాడని తలుస్తుండేవాడిని. మీలాగే ప్రపంచమంతా తిరుగుతుండేవాడిని. భారీ సభలను నిర్వహిస్తుండేవాడిని. రెండు సంవత్సరాల క్రితం, ఫిలిప్పైన్సుకు వెళ్ళమని నన్ను అడిగాడు. అక్కడ బ్రహ్మాండమైన యవ్వనుల సభలో నన్ను బోధించమన్నారు. అలాగే బోధించాను. అక్కడ హైస్కూలుకు, కాలేజీకి మధ్యనున్న మైదానంలో ఆరాధన సభ జరిగింది. ఆ సమయంలో విద్యార్థులు క్లాసుల్లోంచి బైటకు వస్తున్నారు. మొదట బాండు సంగీతం తర్వాత నేను వేదికపైకి వెళ్లి బోధించాలి. జాస్, అది గొప్ప సభ! దైవాత్మ నింపుదల సభలో గొప్పగా జరిగింది. సభలు జరిగిన రెండు రోజుల్లో దాదాపు వెయ్యిమంది యేసును అంగీకరించారు, వ్యక్తగా ఇది నా గొప్పతనం కాదు, ఇది దేవుని కృప, వేదిక దిగినప్పుడు దేవుడు దేవుడు నా ఆత్మలో మాట్లాడాడు. "నన్ను అంగీకరించిన ప్రజలతో దీని తర్వాత ఏమి చేయబోతున్నావు? వారిని విశ్వాసంలో నీవు పెంచి పోషిస్తావా? వీరి బాగోగుల్ని తర్వాత ఎవరు చేస్తారని అడిగాడు. దీపాలు ఆర్పి వేసిన తర్వాత, శబ్దపరికరాలను మూట కట్టిన తర్వాత, దేవుడు నా హృదయంలో శిష్యరికపు ప్రాధాన్యతను, సువార్తీకరణ యొక్క ముఖ్యత్వాన్ని గురించి తెలియజేశాడు. "

జాస్. నా మాటను మీరు జాగ్రత్తగా గమనించాలి. సువార్తను మనం ప్రజలకు బోధించాలి. కరపత్రాలు పంచాలి. వివిధ ప్రాంతాలకు వెళ్ళా సువార్త కూడికలను నిర్వహించాలి. అంతేకాక, వ్యక్తిగత సంబంధాలుండాలి. ప్రతి

విశ్వాసి తన జీవితంలో తప్పక వ్యక్తిగత సంబంధాలను పెంపొందించుకోవాలి. విశ్వాసులందరూ, ఉత్సాహంగా తీవ్రంగా ప్రజలతో సత్సంబంధాలను పెంపొందించుకుంటే నేడు లోకంలో ఉన్న క్రైస్తవ సంగాలు అన్ని ఎంతగొప్ప అభివృద్ధిని సాధించగలవో కదా? యేసు మనకు మాదిరిని చూపించాడు. 12 మందిని తీసుకుని చరిత్రగమనాన్ని మార్చి వేశాడు. మహా సువార్తికుడు జాన్ వెస్లీ ఈ మాటల్ని చెప్పాడు. "పాపాన్ని అధికంగా ద్వేషించి, దేవుడని అధికంగా ప్రేమించే యాభైమందిని నాకు ఇవ్వండి. వారితో ఈ లోకాన్ని తలక్రిందులు చేస్తాను" అన్నాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఊ. కొందరు తలుస్తున్నారు, "నేను నా పొరుగు వారితో మంచి సంబంధాలను నెలకొలుపుకుని ఉంటే బాగుండేది నేను వారితో కలిసి కాఫీ తాగుతూ వారికి సువార్తను చెప్పి ఉంటే బాగుండేడంటున్నారు. అంశమేమంటే, వారిని కలుసుకున్నప్పుడు వారికి మనం యేమని బోధించాలి?" దీనిలో సందేశమేమిటి?

**డా. రోబ్బి గల్లాటే:** ఊ, ఇది చాలా మంచి ప్రశ్న. ఎందుకంటే కాఫీ తాగేందుకే వారితో కూర్చుంటే సమస్య తీరిపోదు, మనం సువార్త సందేశం ప్రకారం జీవితం గడపాలి. ప్రారంభంలోనే యేసు దీన్ని చెప్పాడు. మార్కు 1:15 లో యోహాను చంపబడిన తర్వాత, "యేసు కాలము సంపూర్ణమైయున్నది, దేవుని రాజ్యము సమీపించి యున్నది; మారుమనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు, గలిలయకు వచ్చెను". ఎలా ఇలాంటి మాటను చెప్పాడు. యేసు అక్కడే ఉన్నాడు గనుక దేవుని రాజ్యం అక్కడే ఉంది. ఆ తర్వాత భావగర్భితంగా ఉన్న ఈ మాటల్ని చెబుతున్నాడు. మారుమనస్సు పొంది సువార్తను నమ్మ మన్నాడు. ఇదే యేసు సందేశం. ఇది అధికారమతమైన యేసు క్రీస్తు సందేశం. సందేశం రెండు భాగాలుగా

ఉన్నది. నాణానికి ఒక వైపున మనం పశ్చాత్తాపాన్ని చూస్తున్నాం. ఈ వైపున ప్రతికూలత ఉన్నది. అనుకూలత ఉన్నవైపున ప్రభువైన యేసు క్రీస్తునందలి విశ్వాసమున్నది నాకు పశ్చాత్తాపమే కావాలి.

పశ్చాత్తాప మనగా చేసిన తప్పుకు చింత పడటం. దీన్ని గురించి మనం మునుపే విన్నాం. మీరు మొదట ఒక వైపుకు వెళుతుంటారు, ఆ తర్వాత ఆవైపుకు వెళ్ళడం తగనిపని అని గ్రహించి, వెనుకకు తిరుగుతారు. GPS పరికరం ద్వారా మనం ఇప్పుడు ఎక్కడికి వెళ్ళాలో తెలుసుకుంటున్నాం. గతంలో నేను దారి చెప్పేందుకు నా భార్యపై ఆధారపడేవాణ్ణి, కుటుంబ సభులు మనకు దారి చెబుతుంటారు. ఈ కాలంలో, GPS పరికరం, "దారి తప్పావు, చట్టబద్ధంగా వెనక్కి తిరగమంటుంది. పశ్చాత్తాపమనగా ఇదే". తప్పుదారిన వెళ్తున్నామని గ్రహించి, వెంటనే వెనక్కి తిరగటం. ఐతే ఇది దీనికి మించినది. కేవలం తిరగటం కాదు పాపాన్ని గురించి మనకున్న అభిప్రాయాన్ని మార్చుకోవడం. పాపాన్ని దేవునిలా ద్వేషించడం. వెనక్కి తిరగటం. యేసు క్రీస్తు ప్రభువును అంగీకరించి విశ్వసించడం.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఊ, రబ్బీ. యేసు ప్రజల వద్దకొచ్చి పశ్చాత్తాపపడమన్నాడు. వారు రెండు విషయాలలో పశ్చాత్తాప పడాలి. తాము పాపులమని వారు తెలుసుకోవాలి. తాము దేవుని బిడ్డలమని, తప్పకుండా పరలోకంవెళతామని తలంచారు. ఐతే దేవుని దృష్టిలో మీ స్థితి తెలుసుకొమ్మని యేసు చెప్పాడు. మీరు నీతిని పాటించ లేదు. ఔనా? మీకు రక్షకుడు అవసరం. రక్షకుడెవరనేది ప్రజలిప్పుడు గ్రహించాలి. మెసయ్యఐన యేసే, దేవుని కుమారుడని వారు నమ్మలేక పోతున్నారు. నేటి ప్రజలకు కూడా ఇదే రకం సమస్య ఉన్నది. తమ పొరుగు వాడు పరలోకం వెళితే, తాము కూడా పరలోకం వెళతామని చెబుతున్నారు. వారు వెళ్ళాకపోతే మీరు వెళ్ళరని తెలుసుకోండి. దేవుని దృక్పధాన్ని మనం తెలుసుకోవాలి. మనం

ధర్మశాస్త్రాన్ని తప్పాము. నేను నీతిమంతుడ నని తలచే మీ ఆలోచనల్ని మానండి. నీవు పాపివి. దేవుని వదిలి వేరుగా వెళ్లావు, దేవునితో నీ సంబంధం తెగింది.

తర్వాత, రక్షకుడు ఎవరనే విషయంలో మీ అభిప్రాయాన్ని మార్చుకోవాలి. మీ స్వశక్తి కాదు, ఎక్కడ పనిచేసినా స్వశక్తితో దేవుని తృప్తి పరచలేరు. మీరు పాపంచేశారని, యేసు మాత్రమే రక్షకుడని మనం గ్రహించాలి. ఆయనొక్కడే నిన్ను కాపాడగలడు. యేసు వచ్చి సిలువపై మరణించాడు. పరిహారం చెల్లించాడు. క్షమించేందుకు సిద్ధంగా ఉన్నాడు.

కనుక పశ్చాత్తాపం, మనసు మార్చుకోవడం, వైఖిరి మార్చుకోవడమనగా నేనెవరినని గుర్తించి, చేసిన పాపాన్ని అంగీకరించడం. పశ్చాత్తాపమనగా మన చేతుల్ని చాపడం. విశ్వాసం దీనికి మరో వైపున ఉంటుంది. అనగా మనలను రక్షించే వ్యక్తిగా యేసు క్రీస్తు ప్రభువును నమ్మడం. విశ్వాసాన్ని గురించి లోతుగా వివరించండి.

డా. రోబ్బీ గల్లాటే: ఊ, విశ్వాసమనగా యేసు క్రీస్తు తనను గురించి చెప్పిన సంగతులను నమ్మడం. ఆయన దేవుని కుమారుడు. సమస్త మానవాళి పాప విమోచన కొరకు, ఆదిలోనే ఈ లోకానికి వచ్చేందుకు ఎన్నిక చేయబడిన వాడు. జీవించడమే కాదు, మరణించి, తిరిగి లేచి, పరలోకానికి ఆరోహణమైనవాడు, ఆయన్ను మనం విశ్వసించాలి. చరిత్ర పరంగా యేసు నిజంగా ఈ లోకంలో జీవించాడని మనం నమ్ముతున్నాం. ఆయన దేవుడు. అందుకే ఆయనను విశ్వసిస్తున్నాం. అనగా, ఇది ఒక సంగతిని పూర్తిగా నమ్మడం. ఆలోచన మాత్రమే కాదు క్రియల్లో నమ్మడం. ఈ కుర్చీ నన్ను మోయగలదని నమ్మితే, ఆ మాటను రోజంతా చెప్పొచ్చు. ఇతే, నేను ఈ సంగతిని నమ్మి కుర్చీలో ధైర్యంగా కూర్చోవాలి. నేను యేసు క్రీస్తుపై నా మనసులో ఉన్న విశ్వాసాన్ని క్రియలలో చూపాలి.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఊ. యేసూ, "నీవు రక్షించకపోతే నేను పరలోకానికి వెళ్ళలేను" అని ఆయనతో చెప్పాలి. పశ్చాత్తాపపడితే పశ్చాతాప సహిత విశ్వాసం వస్తుంది. స్వశక్తిపైన ఆధారపడటం మాని వేసి యేసు వైపుకు తిరుగుతాం. ఆయన మన వద్దకు వచ్చి మనల్ని మారుస్తాడు.

మన పొరుగు వాకి మనం ఇలాంటి సందేశాన్ని అందివ్వాలి. నీవు తాగుబోతుగా ఉన్నప్పుడు, మాదక ద్రవ్యాలను సేవిస్తున్నప్పుడు, నీ స్వశక్తితో ఈ పని చెయ్యలేక పోయావు. నీవు క్రుంగిపోయిన స్థితిలో సహాయాన్ని వేడుకోగా, ఆయన నిన్ను క్షమించి, నీ లోపాలతో అంగీకరించాడు.

డా. రోబ్బి గల్లాటే: ఊ. జాస్, రక్షణ పొందటమంటే అది నా బాధ్యతయేనని చెబుతుంటాను. నేనొక స్థితికి చేరుకున్నాను. మద్యపానానికి మాదక ద్రవ్యాలకు అలవాటుపడి- కష్టపడిన తర్వాత, నా స్వశక్తితో నన్ను నేను రక్షించుకోలేననే సంగతిని గత జీవితంలో తెలుసుకోగలిగాను, మరొకరు నన్ను రక్షించేలా సహాయపాడమని నేను దేవుడిని అడగాలి. నన్ను రక్షించే వ్యక్తి యేసు క్రీస్తే, దీని వలన నేను ఉన్నతస్థాయిలో క్రీస్తు రక్షణను అందుకోగలిగాను.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఈ ప్రశ్నను నేను ప్రేక్షకుల్ని అడగబోతున్నాను, దానికి ముందు చిన్న విరామం తీసుకోబోతున్నాము. సరేనా? మీరు పశ్చాత్తాప పడినారా? నీవు పాపంచేశావని తెలుసుకున్నావా? నిన్ను నీవు రక్షించుకోలేవనే సంగతి గుర్తించావా? నీవు చేసిన సత్క్రియల్ని దేవుని ముందు చెబుతేసరిపోదు. అది ఏమాత్రం సరిపోదు. నీవు పరలోకం వెళ్ళాలంటే ఎంత మంచితనం ఉండాలి. నీలో పరిపూర్ణత ఉండాలి. మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులై యుండుడి. మీరు పరిపూర్ణులా? ఎవ్వరమూ

కాదు. మీరు ఈ సంగతిని గుర్తించి, మీకు ఒక రక్షకుడు కావాలని గుర్తించి మిమ్మలను రక్షించమని ఆయనను అడగాలి. ఆయనకు అప్పగించుకుంటే మీ జీవితంలోకి వస్తాడు మీరా పని చేశారా?

మీరు ఆ పని చెయ్యకపోతే, ఇప్పుడేం చెయొచ్చు కదా? ఆయన్ను మీ జీవితంలోకి పిలవండి నేను స్వశక్తిపై ఆధారపడక నీవైపుకు వెంటనే తిరుగుతున్నాను. నేను పాపిననే సంగతిని నీ ఎదుట ఒప్పుకుంటున్నాను. నన్ను రక్షించి మార్చడానికి నీవు నాకు కావాలి. ఈ క్షణం నుండి నేను యేసును నమ్ముతున్నాను- యేసు నా పాపాన్ని భరించాడు. నా పాపాలను పరిహరించడానికైన వెలను యేసు క్రీస్తే చెల్లించాడు. మీరు ఆ పనిని చేస్తే, ప్రభువు నామమున ప్రార్థించు వారందరూ రక్షించబడుదురని బైబిలు చెబుతున్నది.

ఇదే యేసు క్రీస్తు సువార్త లోకంలోని ప్రజలకందరికి ఈ అద్భుత సువార్తను బోధించాలని యేసు క్రీస్తు ప్రభువు ఆజ్ఞాపిస్తున్నాడు. విరామం తరువాత మేము ప్రజలనొక ప్రశ్న అడగబోతున్నాము - సువార్తను ప్రయోజనాత్మకంగా ఎలా బోధించాలి?  విరామం తర్వాత మేమీ సంగతులను చెబుతాము చూస్తూనే ఉండండి.

*****

డా. జాన్ ఆంకర్ బర్గ్:    :  మంచిది మేము మళ్ళీ వచ్చాం. రబ్బీ గల్లాటీ తోటి ఇప్పుడు మాట్లాడుతున్నాము. క్రీస్తు ఇచ్చిన మహా ఆజ్ఞను గురించి చర్చిస్తున్నాము. సువార్త సందేశమంటే ఏమిటనేది చర్చించాం. సువార్త సందేశాన్ని ప్రజలతో ప్రయోజనాత్మకంగా ఎలా పంచుకోవాలనే సంగతి చర్చించబోతున్నాం మనము మొదట చర్చించుకున్న సంగతులను కూడా కలిపి ఈఈ అంశాన్ని వివరించండి.

**డా. రోబ్బి గల్లాటే:** ఊ. మనం ఎక్కడికి వెళ్ళాలనే అంశంలో మనం ప్రజల గుంపుల వద్దకు వెళ్లాలని చెప్పుకున్నాం. ఎక్కడికి వెళ్ళాలని ప్రశ్నించినప్పుడు, మనము సర్వలోకమునకు అన్ని ప్రాంతాలకు వెళ్లాలని నేను చెప్పాను. మూడవదిగా, మనము దేనితోటి వెళ్లాలని ప్రశ్నించాను. మనం సువార్తను తీసుకు వెళ్ళాలి. యేసు క్రీస్తు సువార్తను, పశ్చాత్తాపాన్ని, విశ్వాసాన్ని గురించి ప్రజలకు తెలపాలి. దీన్ని ఎలా చెయ్యాలనేదే ఇక్కడ ప్రశ్న. సువార్తను ఎలా పంచుకోవాలి? దీనిని రెండు భాగాలుగా విభజించి వివరించాలనుకుంటున్నాను. మొదటిది, లోకంలోకి వెళ్లి సువార్తను ప్రకటించాలి. ఐతే, నేటి ప్రజలు, లోకంలోకి వెళ్లి సువార్తను ప్రకటించాలని చదివిన వెంటనే, "చూడండీ, పాస్టరు, నాకు బోధించడం తెలియదు. కనుక ఈ వాక్యం నాకు అన్వయించదు". అని చెబుతారు. ఐతే, క్రీస్తు సువార్తను ప్రకటించాలని చెప్పడానికి మీరు బోధకులైయుండవలసిన పనిలేదు. మీకు సెమినరీ డిగ్రీ ఉండవలసిన పనిలేదు.

ఇక్కడ ఒక ఆసక్తికరమైన సంగతిని చెబుతున్నాను. సొంత జీవితంలో దీనిని తెలుసుకున్నాను. సాక్ష్యం చాలా బలమైనది. చూడండి, జాస్, మద్యపానం, మాదకద్రవ్యాలను వదిలి ప్రభువును అంగీకరించినప్పుడు, ఆ ప్రారంభ దశలో ముఖ్యంగా నా వ్యక్తిగత సాక్ష్యాన్ని ప్రజలకు చెబుతుండేవాణ్ణి. ప్రభువు నన్ను మార్చిన విధానం. దేవుడు నా జీవితంలో చేసిన అద్భుత కార్యాల్ని గురించి, విన్న తర్వాత ఎవ్వరూ దాన్ని గురించి వాదించరని తెలుసుకున్నాను. సాక్ష్యాన్ని చెప్పమని ప్రజల్ని ప్రోత్సహిస్తున్నాను. దీన్నే మనం క్రొత్త నిబంధనలో చూశాం. యోహాను 4లో, యేసు క్రీస్తు భావి వద్ద ఒక స్త్రీని కలుసుకున్నాడు. ఆమె తిరిగి వెళ్లి ప్రజలకు ఈ సంగతిని చెప్పగా ఆ ఊరివారందరూ బయలుదేరి యేసు వద్దకు వచ్చారు.

మరొక విధానం ప్రజలతోటి మాటలాడటం. దీనిని గురించి కొద్దిగా వివరించాను. అంటే. మనం ప్రతిరోజు తప్పక, ఒకే స్థలానికి వెళ్లి అక్కడ అదే మనుష్యుల్ని కలుసుకోవడం. మేము సొంతగా BX అనే సంస్థను నిర్వహిస్తున్నాం, అక్కడరకరకాలైన వ్యాయామాలు చేయడానికి సౌకర్యాలున్నాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : వ్యాయామం చేయడానికి వ్యామశాల ఉంది. అన్ని రకాల వ్యాయామ యంత్రాలున్నాయి. చాలా అద్భుతం.

**డా. రోబ్బి గల్లాటే:** ఊ. మూడు వేలకు మించిన ప్రజలు ఇక్కడ వ్యాయామాలకు వస్తున్నారు. 2800 మంది మా చర్చికి రారు. ఇక్కడ ప్రజలతో మాట్లాడే చక్కని అవకాశమున్నదని గుర్తించండి. నేను ఉదయాన్నే అక్కడ వ్యాయామం చేస్తుంటాను వారానికి కనీసం ముమ్మారు ఉదయపు వ్యాయామం చేసేందుకు ప్రయత్నిస్తుంటాను. అక్కడ ఉన్నప్పుడు, నా చుట్టూ ఉన్నవాళ్ళను జాగ్రత్తగా గమనిస్తుంటాను. అక్కడికి వెళ్లినప్పుడు వారితో కలిసి ఎలా మాట్లాడాలా అని నిరంతరం ఆలోచిస్తుంటాను. "ఇదిగో సహోదరుడా, నువ్వు చనిపోతే నేరుగా పరలోకం వేలతావనే సంగతి నీకు తెలుసా?" నేను ఎప్పుడూ వారినడుగను. వారితోటి సంబాషణ ప్రారంబించేప్పుడు ఇలాంటి ప్రశ్నలు అడుగను. సాధారణంగా ఇలా ప్రారంభిస్తాను. "ఇదిగో మీ పేరేమిటి? మీరేం చేస్తుంటారో చెప్పండి. ఈ ప్రాంతాల్లోనే ఉంటున్నారా?" కాలక్రమంలో వారితో నా పరిచయాలను మెల్లగా పెంచుకుంటాను - గత రెండు సంవత్సరాల కాలంలో వ్యాయమశాలలోంచి పలువురు మా చర్చికి ఆరాధనలకు రావడం ప్రారంభించారు, సంఘంలో జరిగే కార్యక్రమాలకు వస్తున్నారు. దీనికి కారణం, నేను వారికి బైబిలు వచనాన్నో, సువార్త కర పత్రిక ఇచ్చినందు వలన కాదు. దీనికి కారణం నేను వారిని నిజంగా ప్రేమిస్తున్నానని గ్రహించారు. సువార్త కరపత్రికను మించి, బైబిలు వచనాన్ని మించి నేను వారిని ప్రేమిస్తున్నానని గ్రహించారు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఊ. ఇలాంటి పనుల్ని ఎన్నడు చేయని ప్రజలకు మనం ఈ సంగతులను చెప్పాలి. వారికి ఇలాంటి అంశాల్ని గురించి తెలియదు. వారు చర్చికి వచ్చికూర్చుంటున్నారు గాని వారికి ఇలాంటి వేమీతెలియదు.

డా. రోబ్బి గల్లాటే: ఔను.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మీరు మీ సాక్ష్యాన్ని ఇతరులతో పంచుకోవడం ప్రారంభించినప్పుడు ప్రజలు స్పందించడం చూసి మీకు ఆశ్చర్యం కలుగుతుంది. ఒక సారి ప్రయత్నించండి.

డా. రోబ్బి గల్లాటే: ఊ. మంత్రతంత్రాలు మాయాజాల విద్యలను ప్రజలముందు ప్రదర్శించే Penn and Teller అనే సంస్థను గురించి మీలో పలువురు వినే ఉంటారని నేను నమ్ముతున్నాను. ఈ సంస్థలో Penn Jillette అనే వ్యక్తి ఉన్నాడు. అతడు దేవుడు లేడనే నాస్తికుడు. దేనిని చెప్పేందుకు సిగ్గుపడడు. ఈ మాటను పలుమార్లు చెప్పాడు. చెప్పానని ధైర్యంగా ఒప్పుకుంటున్నాడు. ఒక సారి తన కనికట్టు విద్యను ప్రదర్శించిన తరువాత గిదియోను సంస్థ వ్యక్తిని కలిశాడు. అతడు క్రొత్త నిబంధన, కీర్తనల గ్రంధం మాత్రమున్న చిన్న బైబిలును తీసుకొచ్చాడు. ప్రదర్శన తర్వాత ఆ పుస్తకాన్ని అతని చేతికిచ్చి, "మీకు ఈ పుస్తకం నచ్చదని అనుకుంటాను. నేను క్రీస్తు విశ్వాసిని, బోధకుడను కాను నేను ఒక వ్యాపారం చేసి ఆర్జిస్తున్నానన్నాడు". ఆ బైబిలుకు వెనుక, తనను కలుసుకోడానికి తన ఫోను నెంబరును రాశాడు. మీకేదైనా అవసరమొస్తే ఫోను చెయ్యమని చెప్పాడు. Penn Jillette ఇంటర్నెట్లో ఈ వీడియోను రికార్డు చేశాడు. బైబిలు ఇచ్చిన వ్యక్తి గురించి Penn చెప్పిన మాటల్ని నేను చదివి వినిపిస్తాను.

అతడు చెప్పిన మాట, "మతాభిప్రాయాలను మార్చేలా మాట్లాడే ప్రజలను నేను ఎన్నడు గౌరవించను" అనగా ప్రజల అభిప్రాయాలను మార్చడం. అంటే ఒక మతంలోనుండి మరో మతానికి మారిపోవడం. నేను ఇలాంటి పనిస్ గౌరవించనన్నాడు. మనకు ఒక పరలోకం, నరకం ఉన్నదని నమ్ముతా. మనలో కొందరు నిత్య జీవానికి కాక, నరకానికి వెళ్తారని విశ్వసించినా ఇది సామాజికంగా హేయకరమైనది గనుక ప్రజలకు దీనిని గురించి చెప్పాల్సిన అవసరం లేదనడం మంచిదా? అంతేకాక కొందరు నాస్తికులు మతం మార్పిడి చెయ్యడం తప్పని చెబుతున్నారు, "వాళ్ళ జోలికి పోవద్దు. మీ మతాన్ని మీయొద్దనే ఉంచుకొమ్మంటున్నారు. వారిని ఈ మార్గంలోకి తీసుకు రాకుండా ఉండాలంటే వారిని మీరు ఎంతగా ద్వేషించాలి, జాస్?" నిత్యజీవం ఉన్నది కాని దాన్ని గురించి వారికి చెప్పకూడదని అనుకునేంత అధికంగా వారిపైన మీ మనసులో ద్వేషం ఉన్నదా? అనగా, రోడ్డుపై వెళ్తుండగా ఒక లారి మీ పైకి వేగంగా దూసుకుని వస్తున్న సంగతి - నేను గమనించాననుకోండి. ఐతే లారి మీ పైకి వస్తున్న సంగతి మీరు నమ్మడం లేదనుకోండి. అప్పుడు అపాయం నుండి తప్పించేందుకు మిమ్మల్ని పక్కకి లాగేస్తాను. దానికంటే సువార్తను చెప్పడం చాలా ముఖ్యం.

నీవు ఎదుటి వ్యక్తిని ప్రేమిస్తే అతడికి యేసు క్రీస్తు సువార్తను గురించి తప్పకుండా చెప్పాలని, ఆనాస్తికుడు Penn Jillette ప్రకటించాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది రబ్బీ, ఈ కార్యక్రమాన్ని చూస్తున్న క్రైస్తవులు, వెళ్లి ఇతరులకు క్రీస్తు సువార్తను ఎందుకు తప్పక ప్రకటించాలి. దీన్ని గురించి వివరించండి.

**డా. రోబ్బి గల్లాటే:** ఇక్కడ మనకు ప్రోత్సాహానిచ్చేది యేసు క్రీస్తే. అల్పకాలిక సువార్త సేవా ప్రయాణానికి యేసు క్రీస్తు చుక్కాని మాదిరిగా ఉన్నాడు. ఆయన మానవరూపంలో ఈ లోకానికి వచ్చాడు. పరలోకపు

భావనల్ని వదిలి వచ్చాడు. మనకోసం పశువుల శాలలో జన్మించాడు- తండ్రి ఆజ్ఞకు లోబడి ఆయన సేవకునిగా మారడానికి ఇది ఉదాహరణ. జాస్, మన ఈ లోకంలో ఇప్పుడు 16 వేల ప్రజల గుంపులు ఉన్నారు. 16 వేల గుంపులు 16 వేల ప్రజల గుంపులలో, 6 వేల ప్రజల గుంపులు యేసు క్రీస్తు అనే పేరును తమ జీవితంలో ఎన్నడూ వినలేదు. వారు క్రీస్తు సువార్తను వినే అవకాశం లేదు నేనొక సంగతి చెబుతున్నాను. ప్రజలు మొదటి నుండి కోరుకుంటున్న జీవితం, ప్రజలు మొదటి నుండి భయపడుతున్న సేవా జీవితంలో ఉన్నది. ప్రజలు మొదటి నుండి కోరుకుంటున్న జీవితం, వారు మొదటి నుండి భయపడుతున్న సేవా జీవితంలో ఉంటుంది. "నేను అన్యుల వద్దకు వెళ్లనని" అపోస్తలుడు పేతురు చెప్పాడు. యేసు అతణ్ణి అన్యుల వద్దకే పంపాడు. అతడు కోర్నేలిని కనుగొని, తన గమ్యాన్ని తెలుసుకున్నాడు. క్రైస్తవులంటే నాకు మహా ద్వేషమని పౌలు చెప్పాడు. అతడు యేసును దమస్కు మార్గంలో కలిశాడు. తర్వాత దమస్కు వెళ్లి సువార్త బోధించాడు.

విశ్వాసులంగా మనం సమస్తానికి 'సరే'నని చెప్పగలగాలి. చాలా మంది ఇలా చెప్పడం విన్నాను, "నేను నగరంలో ఆ ప్రాంతానికి వెళ్లను. విదేశాలకు వెళ్లను. నేను ఆఫ్రికాకు వెళ్లను. ఉక్రైనుకు వెళ్ళనే వెళ్లను. నేను బాధిత స్త్రీల సంక్షేమ కేంద్రానికి వెళ్లను". విశ్వాసులంగా మనం అన్నిటికీ 'సరే' ననడానికి సిద్ధపడాలి. దేవా, నన్ను ఎక్కడికి వెళ్ళమంటావు. నేను అక్కడికి ఎలా వెళ్ళాలి? నన్ను పంపించు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాననాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : చాలా చక్కని సలహా, అద్భుతమైన ఉపదేశం. ప్రజలారా, వచ్చేవారం మనం ఈ కార్యక్రమంలో మలుపు తిరిగి, క్రీస్తు ఇచ్చిన మహా ఆజ్ఞలో మరొక భాగాన్ని పరిశీలించబోతున్నాము. యేసు క్రీస్తు ఈ సందర్భంలో అద్భుతమైన విషయాలను బోధించాలని ప్రజలకు చెబుతున్నాడు. సెమినరీలో చదివి

ఉండని వారికి ఇది చాలా కష్టమైనా పని అనిపిస్తున్నది కదా? ప్రతి క్రైస్తవుడూ, మామూలు మనుషులు కూడా ఈ పనిని ఎలా చెయ్యగలరో మేము మీకు వివరించబోతున్నాము. ఇది చాలా ముఖ్యమైన కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని తప్పక చూడండి.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org